## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:252 | ఆదివారం ఏప్రిల్ 12, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# వెనక్కి వచ్చి..
## రాహుల్‌తో మోదీ మాటామంతి

- సందర్భం: జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంట్ లోని 'ప్రేరణా స్థల్' వద్ద నివాళు లర్పించేందుకు నేతలందరూ హాజరయ్యారు.
- అరుదైన దృశ్యం: రాజకీయంగా ఎప్పుడూ విమర్శలు చేసుకునే మోదీ, రాహుల్ గాంధీ ఒకరినొకరు పలకరించుకోవడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
- ముఖ్య అతిథులు: ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు స్పీకర్ ఓం బిర్లా, జేపీ నడ్డా మరియు ఇతర ప్రముఖ నేతలు పాల్గొన్నారు.
- ప్రత్యేక పలకరింపు: అందరినీ పలకరించి ముందుకు వెళ్లిన ప్రధాని మోదీ, మళ్లీ వెనక్కి వచ్చి మరీ రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా కొద్దిసేపు ముచ్చటించడం అందరి దృష్టిని ఆకర్షించింది.



పార్లమెంట్ ప్రాంగణంలో శనివారం ఉదయం ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఎప్పుడూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొనే ప్రధానమంత్రి మోదీ– కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా నివాళు లర్పించేందుకు రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు నాయకులు పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణా స్థల్‌కు వచ్చారు. పేజి 2లో ▶

## రోడ్డు పక్కన కూర్చొని..
# పరీక్ష రాసి

బిహార్ లో జరిగే పరీక్షలు ప్రతిసారీ చర్చనీయాంశం అవుతున్నాయి. ఇటీవల విమానాశ్రయ రన్‌వేపై కొందరు పరీక్షలు రాస్తుండగా తీసిన వీడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా కొందరు విద్యార్థులు తరగతి గదిలో కాకుండా.. ఏకంగా రోడ్డు పక్కన కూర్చొని పరీక్ష రాస్తున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. పేజి 2లో ▶



# కాల్పుల విరమణ తర్వాత.. భారత్‌కు తొలి ఎల్పీజీ ట్యాంకర్..!



గల్ఫ్ నుంచి భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'జగ్ విక్రమ్' హర్మూజ్ (ఎశీతీఎబఓ) జలసంధిని సురక్షితంగా దాటింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత జలసంధిని దాటిన ఈ నౌక ఈ మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించింది. మరికొద్ది రోజుల్లో ఇది భారత్‌కు చేరుకోనుంది. అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత హర్మూజ్‌ను దాటిన మొట్ట మొదటి నౌక ఇదే. ఈ గ్యాస్ ట్యాంకర్ 20,000 టన్నుల ఎల్పీజీని తీసుకురానుంది. పేజి 2లో

### పూలే జయంతి సందర్భంగా సిఎం
## రేవంత్ నివాళి



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర
## నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం

**2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు**
**42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్**
**బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం**
**రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి**

కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పేజి 2లో ▶



## ప్రభుత్వ నియమాల ప్రకారం సింహాచలం అప్పన్న చందనోత్సవం: మంత్రి ఆనం



సింహాచలం: ప్రభుత్వ నియమాల ప్రకారం సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి చందనోత్సవం నిర్వహిస్తామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులకు తొలుత నిజరూప దర్శనం కల్పిస్తామన్నారు. సింహాచలం చందనోత్సవ ఏర్పాట్లపై మంత్రులు అనిత, బాలవీరాంజనేయస్వామితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భక్తులు స్లాట్‌ల ప్రకారమే దర్శనాలకు రావాలని సూచించారు. పేజి 2లో ▶

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది
## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి




చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. పేజి 2లో ▶

# పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

పేజి 2లో ▶



## ప్రేమ జంటల వీడియోలు.. మాచర్ల ఏఎస్పై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు



మాచర్ల: పల్నాడు జిల్లా మాచర్ల ఏఎస్పై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన్ని సస్పెండ్ చేస్తూ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రేమజంటల వీడియోలు తీసి బెదిరించి శ్రీనివాస్ డబ్బు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. పేజి 2లో ▶

## అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి గాయాలు




కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న అంబులెన్స్‌ను వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. పేజి 2లో ▶

## మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్ ఆసక్తికర కామెంట్లు

అమరావతి: మంత్రి టీజీ భరత్ వ్యాయామం చేస్తూ బల్లపైకి ఎగురుతున్న వీడియోపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అడ్డంకులు అధిగమిస్తున్నారంటూ లోకేశ్ ఎక్స్‌లో సరదా పోస్టు పెట్టారు.



పేజి 2లో ▶

## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే:



2లో..

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఃయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

మొదటిపేజీ తరువాయి

**ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి గాయాలు**

ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ సలేహ భాను(63), అంబులెన్స్ డ్రైవర్ షేక్ సర్దార్ (35) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. పేషెంట్ భర్త సైఫుల్లా ఖాన్ (76) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. సలేహ భాను ఆరోగ్యం క్షీణించడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఆదిలాబాద్‌లోని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో అంబులెన్స్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడపడం, అతి వేగం వంటి ఆరోపణలతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్ ఆసక్తికర కామెంట్లు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలపాలనేది ప్రభుత్వం లక్ష్యమని లోకేశ్ స్పష్టంచేశారు.

## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే:

మొదటిపేజీ తరువాయి

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో మంచి పాలన అందించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని ఎంత వరకు అమలు చేసిందని ప్రశ్నించారు.“ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి ఎన్నిసార్లు వెళ్లారో.. ఎందుకు వెళ్తున్నారో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు. యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఊరించి.. గద్దెనెక్కి గడిచిన రెండున్నరేళ్లలో 11వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. స్కూటీలు, నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మహిళలను కూడా మోసం చేశారు. రెండు నెలల పింఛను ఇవ్వకుండా వృద్ధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించింది. గడిచిన 28 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు” అని కేటీఆర్ విమర్శించారు.

## ప్రేమ జంటల వీడియోలు.. మాచర్ల ఏఎస్సై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు

మొదటిపేజీ తరువాయి

వీడియోలు చూపించి, కోరిక తీర్చాలంటూ యువతులు, మహిళలను వేధిస్తున్నట్లు తేలడంతో ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఏఎస్సై నిర్వాకాల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ అంశం పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ జరిపి చర్యలు చేపట్టారు.

అసలేం జరిగిందంటే..

మాచర్ల నియోజకవర్గంలోని పర్యాటక ప్రదేశాలకు ప్రేమికులు ఎక్కువగా వస్తుంటారు. కళాశాల విద్యార్థులు కూడా సరదాగా గడిపేందుకు వస్తుంటారు. వారిని సదరు ఏఎస్సై వీడియోలు తీయిస్తూ.. స్టేషన్‌కు పదండి అంటూ భయపెట్టి నగదు వసూలు చేసేవారు. అంతటితో ఆగక.. తన కోరిక తీర్చాలంటూ యువతులను బెదిరించేవారు. మాచర్ల మండలం జమ్మలమడకకు చెందిన ఓ ఆటోడ్రైవర్ చేత ఈ వీడియోలు తీయించేవారు. జంటలు సన్నిహితంగా ఉన్న వీడియోలు తీసి, బెదిరించి డబ్బు వసూలు చేసేవారు. మాచర్లలో ఓ వ్యాపారి ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో తీసి, వారిని బెదిరించి పలు దఫాలుగా డబ్బు వసూలు చేశారు. అదే స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ సైతం ఇదే పంథాలో వెళుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

మొదటిపేజీ తరువాయి

వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## ప్రభుత్వ నియమాల ప్రకారం సింహాచలం అప్పన్న చందనోత్సవం: మంత్రి ఆనం

మొదటిపేజీ తరువాయి



అప్పటికప్పుడు వచ్చే భక్తులకు కొన్ని ఇబ్బందులు రావొచ్చని తెలిపారు.

ఒకసారి క్యూలైను నిండితే 25వేల మంది దర్శనాలు చేసుకోవచ్చని అన్నారు. ఈసారి 70శాతం టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. సింహాచలం క్షేత్రంలో ఈ నెల 20న చందనోత్సవం జరగనుంది. ఆ రోజు దాదాపు 1.50 లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి అనిత అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సామాన్య భక్తుల దర్శనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

# వెనక్కి వచ్చి.. రాహుల్‌తో మోదీ మాటామంతి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అక్కడే ఉన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభాపక్ష నేత జేపీనడ్డా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర నేతలను మోదీ పలకరించి, ముందుకువెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒకదానిపై ఒకటి తీవ్ర విమర్శలు చేసుకుంటున్న ఈ సమయంలో వీరిమధ్య చోటుచేసుకున్న ఈ చిన్నపాటి సంభాషణ ఆకట్టుకుంటోంది.

# రోడ్డు పక్కన కూర్చొని.. పరీక్ష రాసి

మొదటిపేజీ తరువాయి

వారి పక్కనుంచే వాహనాలు కూడా వెళ్తుండటం గమనార్హం. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

బిహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. ఒక ప్రైవేటు కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ తమ విద్యార్థులకు ఇటీవల పరీక్షలు నిర్వహించింది. అయితే, సరైన సదుపాయాలు లేకపోవడంతో తరగతి గదిలో కాకుండా.. విద్యార్థులు రోడ్డుకు ఇరువైపులా కూర్చొని పరీక్ష రాయాల్సివచ్చింది. అందులో కొందరు మోకాళ్లపై కూర్చొని.. మరికొందరు నిల్చొని పరీక్షలు రాశారు. ఈ ఘటనను ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా.. తాజాగా అది చక్కర్లు కొడుతోంది. దీనిపై నెటిజన్లు విభిన్నంగా కామెంట్లు చేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలలను సరిగ్గా నిర్వహించకపోవడం వల్లే.. ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు డిమాండ్ పెరిగిపోతుందని కొందరు మండిపడుతున్నారు. వాటిలో కనీస సదుపాయాలు కూడా ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా.. విద్యార్థులు తరగతులకు హాజరవుతూ, చదువుపై శ్రద్ధ చూపడాన్ని మరికొందరు ప్రశంసిస్తున్నారు.

## కాల్పుల విరమణ తర్వాత.. భారత్‌కు తొలి ఎల్పీజీ ట్యాంకర్..!

మొదటిపేజీ తరువాయి

జలసంధిని దాటడానికి అనుమతి కోసం జగ్ విక్రమ్ వారం రోజులకు పైగా గల్ఫ్ జలాల్లో ఎదురుచూసినట్లు షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. ఈ ట్యాంకర్ ముంబయిలోని గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యానికి చెందినదిగా తెలుస్తోంది.

మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని.. త్వరలో అవి కూడా ఇదే మార్గం గుండా భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని నివేదికలు పేర్కొన్నాయి. వాటిలో ఒక ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ ట్యాంకర్, ఒక రసాయన ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటైనర్ నౌకలు, రెండు బల్క్ క్యారియర్లు, మూడు ఇతర నౌకలు ఉన్నట్లు తెలుస్తోంది

# పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్ని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ

డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల ఐటిడిఏల బలోపేతం

**ఒకరోజు కార్యశాలలో కేంద్ర డైరెక్టర్ సమీక్ష**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి డేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక – శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు.

గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని

# పినపాక మండలంలో మద్యం సిండికేట్ మాఫియా రెచ్చిపోతోంది.

- బెల్ట్ షాపులతో గ్రామాలు గందరగోళం.
- ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం... గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.
- యువత, చిన్నారులు మద్యానికి బానిసలు... కుటుంబాల్లో కలహాలు.
- బ్లాక్ మార్కెట్ దందా జోరు... క్వార్టర్‌పై అదనపు వసూళ్లు
- మహిళల ఆందోళనలు... శాంతిభద్రతలకు సవాల్‌గా మారిన పరిస్థితి

**పినపాక మండలం;జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక మండలంలో మద్యం సిండికేట్ మాఫియా అడ్డగోలుగా విస్తరిస్తోంది. ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగి,




ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తున్నాయి. ఎక్కడ చూసినా మద్యం సులభంగా లభిస్తుండటంతో యువతతో పాటు చిన్నారులు కూడా మద్యానికి అలవాటు పడుతున్న దుస్థితి నెలకొంది.

గ్రామాల్లో అనుమతులు లేని బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరిగిపోతుండగా, అక్కడ మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కో క్వార్టర్‌పై రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ సిండికేట్ మాఫియా కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్లను బ్లాక్ మార్కెట్ ద్వారా సరఫరా చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా, మద్యం అధికంగా అందుబాటులో ఉండటంతో గ్రామాల్లో కుటుంబ కలహాలు పెరిగాయి. కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుండగా, మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల గొడవలు, అల్లర్లు జరుగుతూ శాంతిభద్రతలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఈ పరిస్థితులు పోలీసులకు కూడా తలనొప్పిగా మారాయి. అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కళ్ళు మూసుకుని లంచాల మత్తులో చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

స్థానిక ప్రజలు, మహిళలు వెంటనే స్పందించి బెల్ట్ షాపుల వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని, అన్ని బ్రాండ్లు కేవలం లైసెన్స్ ఉన్న వైన్ షాపుల్లో మాత్రమే లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే మద్యం అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరుతున్నారు.ప్రజల డిమాండ్లు:

గ్రామాల్లోని అన్ని బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలి.మద్యం సిండికేట్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఎక్సైజ్ శాఖ పనితీరుపై ఉన్నత స్థాయి విచారణ జరపాలి.యువతను మద్యానికి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పినపాకలో మద్యం నియంత్రణ లేకుండా కొనసాగితే గ్రామీణ సమాజం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశముంది.

# సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

బూర్గంపాడు మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కె.ఆర్.కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, స్థానిక పంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పశు వైద్య అధికారి ఠాగూర్, మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహారాజు, మండల హౌసింగ్ శాఖ అధికారి



ఉదయ్ కిరణ్, సిడిపిఓ రేవతి, సర్పంచులు బాదం వెంకటేశ్వర రెడ్డి, బాబోయ్ పద్మ, గుండి బాబురావు, శర్ప నాగమణి, మంగమ్మ, కిషోర్, సరోజ, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, డిప్యూటీ తహాశీల్దార్ సమ్మయ్య, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఇంగువ రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, పూలపల్లి సుధాకర్ రెడ్డి, చల్లా



వెంకటనారాయణ, మండల యూత్ ప్రెసిడెంట్ నిమ్మల హరీష్ యాదవ్, పోతు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, తిరుపతి చంటి, బెల్లంకొండ రామారావు, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్ రావు, రహీం ఖాన్, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, చెంచలపు శ్రీనివాస్ రావు, చిప్పా రాజు, చిత్ర నాని, ఆర్పీ, రాజు, దాసరి సాంబ, బోనం నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లుపల్లిలో దాతృత్వం -- బాధిత కుటుంబానికి కుట్టు మిషన్ దానం

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఏప్రిల్11 మెదక్ జిల్లా:**

మల్లుపల్లి గ్రామానికి చెందిన ధ్యాన బోయిన రాజు ఆకస్మిక మరణంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భార్య పూజితతో పాటు ఐదు సంవత్సరాల లోపు ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారడంతో వారి జీవనోపాధి సమస్యగా మారింది. ఈ పరిస్థితిని గుర్తించిన గ్రామ సర్పంచ్ నరేష్ గారు, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ గారికి విషయం తెలియజేశారు. స్పందించిన హైదరాబాద్‌కు చెందిన



సోనూసూద్ బృందం భార్గవ్ ఆర్యన్, శ్రావ్య గుప్తా, ఇమ్రాన్, సన్నీ గారు కుటుంబానికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో కుట్టు మిషన్‌ను దానం చేసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి నరేష్ గారు, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ గారు, మహేష్ గారు, భాను గారు, ఉప సర్పంచ్ చౌదరిపల్లి గణేష్ వార్డ్ సభ్యుడు చిటుకుల రాజవంశీ మరియు గ్రామస్తులు శేరి నారాయణ, మాలజంగం వీరప్రసాద్, ధ్యానబోయిన సురేష్, శేరి హరినాథ్, రామంతపురం మోహన్, ధ్యానబోయిన సాయిలు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు. దాతల సహకారంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఈ చర్య స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# తెలంగాణ జాగృతి మానుకోట జిల్లా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్నా పార్టీ బహిరంగ సభ గోడ ప్రతీనీ విడుదల

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

మహబూబాబాద్ జిల్లా
జిల్లా జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అక్క ఈ నెల 25 నా ఆవిష్కరణ చేయనున్న నూతన పార్టీ పైన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.గంధసిరి వేణు జాగృతి మానుకోట జిల్లా సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం కు ముఖ్య అతిదులుగా జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మరియు జాగృతి మహిళ రాష్ట్ర అధ్యక్షులు మారిపెల్లి మాధవి హాజరైనారు హాజరై, జాగృతి ఏర్పాటు సంభదించిన భారీ బహిరంగ సభను పోస్టర్స్ ను వారి చేతులమీదుగా ఆవిష్కరణ చేసి



మీడియతో వారు మాట్లాడారు.జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, మహిళ అధ్యక్షులు మారుపెల్లి మాధవి మాట్లాడుతూ ఈ నెల 25 నా కల్వకుంట్ల కవిత గారూ పెట్టబోతున్నా నూతన రాజకీయ పార్టీ సంబందించిన బహిరంగ సభ ను మేడ్చల్ జిల్లా మునిరాబాద్ లో నిర్వహించనున్నట్టు ఈ సభను మానుకోట జిల్లా లోని ప్రజలు గిరిజన బిడ్డలు అత్యధికంగా తరలి రావాలి అని అన్నారు ఈ ప్రాంత ప్రయోజనాలు కాపాడే పార్టీ గా, తెలంగాణ ఆస్తిత్వాన్ని కాపాడే ఇంటి పార్టీ గా యువత కు, విద్యార్థులకు, మహిళల కు పెద్ద పిటా వేసేవిధంగా విప్లవత్మాకమైన మార్పుల తో జాగృతి పార్టీ రాబోతుంది అని దానికి గాను ఆ రాజకీయ చారిత్రక ఘట్టాన్ని విజయవంతం చేయడానికి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు ఎస్.కె . ఆసిఫ్ అలీ, ధర్మారపు పవన్ కుమార్, కళ్యాణ్ నాయక్, శంషుద్దీన్, మా పల్లె వేణు, దుర్గాప్రసాద్, జన్ను సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానం వేడుక లో పాల్గొన్న యం ఎల్ ఏ పాయం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



అశ్వాపురం మండలంలోని చింత్రియలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సవలం నారాయణమ్మ కిసిందర్ రావు కుమార్తె నాగలక్ష్మి ప్రధానం వేడుక కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కాబోయే వధువును ఆశీర్వదించి నూతన వస్త్రాలను కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల కు, బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, సర్పంచ్ లు ఎనిక ఉషారాణి, తెల్లం నాగమణి, సబ్కా పిచ్చయ్య మరియు నాయకులు తెల్లం వీరభద్రం, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం నాగరాజు, వేముల విజయ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కోలా శశికాంత్, కందుల శ్రావణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు వార్డమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలశీలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చల్మెడ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చి 11**



కోనరావుపేట మండల కేంద్రంలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంటును బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు టాస్ వేసి ప్రారంభించారు ముందుగా క్రీడాకారులతో కరచలనం చేసి పరిచయం చేసుకున్నారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు మండల స్థాయి జిల్లా స్థాయి వరకు రాణించాలని తెలిపారు క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను అందజేసి ఈ క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతంగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు ఈరోజు కొనరావుపేట లయన్స్ జం కొనరావుపేట నవాబ్స్ మ్యాచ్ ఆడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మండల అధ్యక్షుడు తాజా సర్పంచులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



- క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించినారు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో
కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో గత నెల రోజులుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, లిక్కర్ బాటిల్స్, బీరు బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాసెస్, ఐస్ క్రీమ్ కప్స్, ప్లాస్టిక్ పేపర్స్,మరియు విస్తరాకులు వంటి చెత్త పదార్థాలను ఏరి వేయడం జరిగినది. అదేవిధంగా ఎండిపోయిన చెట్ల కొమ్మలను అన్నిటినీ ఏరివేసి కాలబెట్టడం జరిగినది. ఈ సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ....... మన వాకర్ అసోసియేషన్ వలననే ఈ గ్రౌండ్ పరిశుభ్రంగా ఉంటుందని మనము వాకర్స్ గా కేవలం ఆరోగ్యం పైననే దృష్టి పెట్టడం కాకుండా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడంలో కాళోజి వాకర్స్ ఎనలేని కృషి



చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, వేముల రవీందర్, విద్యాసాగర్, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారావు, దేవేందర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి, వెంకటేశ్వర్లు,శ్యామ్ రావు, యాకన్న, మధుకర్, నరసింహారావు, సంద వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు....

అదేవిధంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే భారత దేశంలో దాదాపు 200 సంవత్సరాల క్రితమే బలహీన వర్గాలకు అక్షరాస్యత ప్రాముఖ్యతను తెలియజేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి అణగారిన వర్గాల పిల్లలతో పాటు అగ్రవర్ణాల పిల్లలకు కూడా తన భార్యతో కలిసి పాఠశాలలను ఏర్పాటు చేసి, బాలికలకు విద్య చెప్పిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అలాంటి మహానుభావుని ఆశయాలను మనందరం నెరవేర్చడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య, విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, వేముల రవీందర్, నేతుల వెంకన్న, జిలకర శ్రీహరి, దేవేందర్ రెడ్డి, యాకన్న,విద్యాసాగర్, నరసింహ రావు, గోనె శ్యామ్ రావు, మధుకర్, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కీ. శే. ఒంటెల మంగారెడ్డి జ్ఞాపకార్థం - ఫ్రీజర్ ను గ్రామానికి అందించిన ఒంటెల సోమిరెడ్డి కి కృతజ్ఞతలు

- గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

మహబూబాబాద్ జిల్లా చిన్నకోడూరు మండలం గుండంరాజుపల్లి
గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మొదలు నుండి ప్రతి నిత్యం గ్రామ అభివృద్ధి నీ కాంక్షిస్తూ, ప్రభుత్వ పథకాలతో పాటు, దాతల రూపంలో కూడా ఆర్థిక సహాయం అందితేనే సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందన్న ఆశయంతో ఉంటూ, తన ఆలోచనలను పలువురితో పంచుకుంటున్న క్రమంలో, సర్పంచ్ అభివృద్ధి తపన నీ హర్షించి, సహృదయం తో గ్రామం అభివృద్ధిలో నేను భాగస్వామిని అవుతా అంటూ, తన తండ్రి కీ.శే. ఒంటెల మంగారెడ్డి జ్ఞాపకార్థం, పేదలకు అందుబాటులో ఉండాల్సిన ఫ్రీజర్ నీ మన గుండంరాజుపల్లి గ్రామానికి అందించిన ఒంటెల సోమిరెడ్డి ని, వారి సేవా గుణాన్ని సర్పంచ్ గునిగంటి కమలాకర్ కొనియాడారు..
ఇలాగే గ్రామ అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని,



అలాగే దాతలను ముందుకు తీసుకరావడంలో, మరియు ప్రభుత్వం నుండి అభివృద్ధి పనులను తీసుకురావడంలో నేను ప్రధాన పాత్ర పోషిస్తానని సర్పంచ్ కమలాకర్ చెప్పారు.
ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి కుటుంబ సభ్యులు మరియు ఉపసర్పంచ్ శైలజ చంద్రయ్య, వార్డు సభ్యులు పట్ల రవికిరణ్, చిలువేరు నర్సయ్య, సిపిఐ నాయకులు గంజి శేషాద్రి, చిర్ర రామన్న, ఉగ్గుల నాగయ్య, గుణగంటి కృష్ణ, బొబ్బ వెంకటరెడ్డి, సూరబోయిన లింగన్న, కుర్ర నగేష్, చిలువేరు జానీ, వేణు తదితరులతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మనిషి విలువ కులంలో కాదు మానవత్వంలో ఉంది

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సామాజిక సంఘసంస్కర్త జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా వారికి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బలాష్టి. రమేష్ మాట్లాడుతూ ఆనాడు చదువు కొద్దిమందికే పరిమితమని జ్యోతిబాపూలే చేసిన కృషి ఫలితంగానే నేడు విద్య అందరికీ హక్కుగా మారిందని పూలే పోరాటం వల్ల కుల ఆధిపత్యం పై ప్రశ్నలు మొదలై నేడు సమానత్వం, సామాజిక న్యాయం రాజ్యాంగ విలువలుగా మారి, సమసమాజ స్థాపనకు పునాదిగా నిలిచాయని జ్యోతిబాపూలే పోరాట ఫలితంగానే విద్య, సమానత్వం, మహిళా విముక్తి, సామాజిక న్యాయం వంటి సమస్యలు నేడు పరిష్కార దశకు వస్తున్నాయని అయితే మనిషి విలువ కులంలో కాదు మానవత్వంలో ఉందని ఆయన కలల సమాజం పూర్తిగా




సాకారం కావాలంటే ఇంకా పోరాటం కొనసాగించాల్సిందే అని అన్నారు. ఉపాధ్యాయులుగా, ఫెడరేషన్ కార్యకర్తలుగా ఆ బాధ్యత మనదే అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల విద్యాశాఖ అధికారి రాందాస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి.ఉపేందర్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ ,గార్ల మండల అధ్యక్షులు పాపవత్. యాదగిరి సీనియర్ నాయకులు బి. అంజయ్య, కోడం శ్రీనివాస్, గొర్రె శ్రీనివాస్, మనోహర్, సరిరామ్, మండవ రాజు. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి గరుత్మంతుడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 12**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లిలోని రామాలయంలో ఈనెల 22వ తేదీ నుంచి జరగబోవు ఆంజనేయ ,గరుత్మంతుడ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



మంచినీరు మరియు శాంతిభద్రతలు పరిరక్షణ, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని .అలాగే దేవాలయ అలంకరణ సంబంధించిన ఏర్పాట్లు మొదలగు అన్ని విషయాలపై సమగ్రంగా చర్చించారు. 439 ఏళ్లగా చరిత్ర గల ఈ ఆలయంలో చరిత్రలో నిలిచిపోయే మహా అద్భుత ఘట్టం ఆంజనేయ, గరుత్మంతుడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంఅని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భక్తులందరూ విచ్చేసి ఆ సీతారామ చంద్రులు ఆశీర్వాదం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ తులసిరావు ,సూర్యారావు, ఆనందరావు, హిమగిరిరావు, యాదగిరిరావు , నాగరాజు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజా దేవి రంగారావు, పగడాల బాబురావు, ఆలయ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 11, 2026:**





వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి - అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకుల వేదవ్యాస్, ఆర్.ఎం.ఓ. భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 11:**





సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు ఎస్టిపిపి లో మహాత్మా జ్యోతిరావు బాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి పాల్గొన్నారు. ఎస్టిపిపి లోని ఓపెన్ ఆడిటోరియం లో జరిగిన ఈ వేడుకలలో ముందుగా ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి మహాత్మా జ్యోతిరావు బాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్టిపిపి ఉద్యోగులు కూడా పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈడి, జిఎంలు మహాత్మ జ్యోతి బాపూలే గారి జయంతి సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే (1827-1890) భారతదేశపు అగ్రగణ్య సాంఘిక సంస్కర్త, విద్యావేత్త మరియు కుల నిర్మూలన పోరాట యోధుడని కొనియాడారు. పూణేలో తన భార్య సావిత్రిబాయితో కలిసి 1848 లో బాలికల కోసం మొదటి పాఠశాల స్థాపించి, స్త్రీ విద్యకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేశారని తెలిపారు. సత్యశోధక్ సమాజ్ స్థాపించి కుల వివక్షకు, సమాజంలోని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఆయన వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని, బాల్య వివాహాలను వ్యతిరేకించారన్నారు. అస్పృశ్యత నిర్మూలనకు జీవితాంతం కృషి చేశారు. పూలే 'గులాంగిరి' (గులాం తనము), 'షెత్కర్యంచ అసూడ్' (రైతు కష్టాలు), 'సర్వజనిక్ సత్యధర్మ' వంటి పుస్తకాల ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించారని తెలిపారు. సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించారు. దీనిలో రటైతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవారని, సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారని " తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ఎస్టిపిపి లో నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జీఎం ఎస్టిపిపి శ్రీ ఎం.నరసింహారావు , జీఎం (పీసిఎస్ ఒ ఓ అండ్ ఎం) శ్రీ ఎం. మదన్మోహన్ , ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ శ్రీ సత్యనారాయణ గారు, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ పంతులా , పవర్ ప్లాంట్ హెడ్ శ్రీ అఖిల్ కపూర్ , డీజీఎం(పర్సనల్) శ్రీ డి. కిరణ్ బాబు , ఎస్టిపిపి బిసి లైసన్ ఆఫీసర్ శ్రీ వీర బ్రహ్మం , ఎస్టిపిపి బిసి వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శ్రీ మెరుగు రాకేష్ , బిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎస్. విజయ్ కుమార్ గారు, ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ శ్రీ జనగామ శ్రీనివాస్ , ఎస్టి అసోసియేషన్ తరపున శ్రీ బానోతు రాము , ఇతర అధికారులు , ఉద్యోగులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు SC హోదా కల్పించాలి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్11 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆస్తి రిపోర్టర్ అలవాల రవికుమార్**



ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సమితి ఆధ్వర్యంలో ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా దళిత క్రైస్తవ సమితి రాష్ట అధ్యక్షులు పాస్టర్ కె జె ఉదయ్ బాబు మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగంలో ఆర్టికల్ 25 లోని మత స్వేచ్ఛ ను కాలరాస్తు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ఆంధ్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు లో కౌంటర్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు దళిత క్రైస్తవ సమితి రాష్టనాయకులు 35 వార్డు కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దళితుల మత స్వేచ్ఛ కు భంగం వాటిల్లుతుందని ఈ తీర్పు ను సుప్రీంకోర్టు సమీక్షించాలని కోరారు దళిత క్రైస్తవ సమితి చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ సమితి రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా రవి రాష్ట కార్యదర్శి కె ప్రశాంత్ దళిత క్రైస్తవ సమితి జిల్లా నాయకులు పంతం నర్సయ్య వీ-ఫ్రూ జీల్లా నాయకులు నేమ్మాది బాబు జాగృతి జీల్లా అధ్యక్షులు సతీష్ దళిత క్రైస్తవ సమితి హూజూర్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి తలకప్పల కృపాదానం కార్యదర్శి ఐజాక్ న్యూటన్ మరియు అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుదళిత క్రైస్తవ సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో మే 11 న తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి మేధావులు విద్యావేత్తలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు

# ఆలయాల్లో అందరికీ సమాన అవకాశం కల్పించాలి






**పూజారులుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ లను నియమించాలి మందక్రిష్ణ మాదిగ "డిమాండ్"**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 11 ఏప్రిల్**

హిందూ దేవాలయాల్లో కేవలం బ్రాహ్మణులను మాత్రమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారిని కూడా పూజారులుగా (అర్చకులుగా) అనుమతించాలనే ఒక బలమైన డిమాండ్ సమాజంలో విస్తృత చర్చకు దారి తీస్తోంది.

దేవుడి ముందు మనుషులంతా సమానులే అయినప్పుడు, దేవుడికి సేవ చేసే భాగ్యం కేవలం ఒకే వర్గానికి ఎందుకు పరిమితం కావాలి? అర్హత, భక్తి, మరియు పూజా విధానాలపై అవగాహన ఉన్న ఏ వ్యక్తినైనా.. కులంతో సంబంధం లేకుండా గుడులలో అర్చకులుగా నియమించాలి అని పలువురు సామాజిక వేత్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

ఈ డిమాండ్‌ను సామాజిక న్యాయం దిశగా ఒక "విప్లవాత్మక అడుగు" అని బడుగు, బలహీన వర్గాలు స్వాగతిస్తుండగా.. మరికొందరు మాత్రం తరతరాలుగా వస్తున్న సంప్రదాయాల కోణంలో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దేవుని సేవలో కుల వివక్షకు చోటు ఉండకూడదనే ఈ వాదన హిందూ సమాజంలో ఒక సరికొత్త మార్పుకు నాంది పలకనుందా అన్నది ఆసక్తికరంగా మారింది....

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11: డిండి :-**



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం,దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనది అని ఆయన అన్నారు.బడుగు,బలహీన వర్గాల ఆత్మ గౌరవం, సమ సమాజ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని అభివర్ణించారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని ఆయన అన్నారు.అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి, సమ సమాజ పునర్నిర్మాణం కోసం మొట్టమొదట పునాదులు వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. ప్రతి ఏడాది పూలే జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని అన్నారు.దేశంలో సబ్బండ కులాల సామాజిక మార్పు కోసం తన జీవితకాలాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డిండి మండలాధ్యక్షుడు రాజీనేని వెంకటేశ్వర్ రావు,ఎర్రగుంటపల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రావు,గొడుగు వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా దినేష్ ప్రమాణ స్వీకారం. శుభాకాంక్షలు తెలిపిన అడువాల జ్యోతి లక్ష్మణ్





**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( ఏప్రిల్ 11)**

జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సంగనభట్ల దినేష్‌కు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని సుమంగళి గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని దినేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ. దినేష్ నాయకత్వంలో జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన నిలయాలుగా నిలవాలని, విద్యార్థులు, యువతకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ లైబ్రరీలు, ఈ-రిసోర్సులు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ప్రత్యేక పుస్తకాలు, మార్గదర్శక సదస్సులు ఏర్పాటు చేస్తూ వినూత్న కార్యక్రమాలతో జగిత్యాల జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని ఆమె కోరాడు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, వికలాంగుల, సీనియర్ సిటిజన్స్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ గారు, జగిత్యాల శాసనసభ్యుల సంజయ్ కుమార్ గారు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య గారు , కోరుట్ల శాసనసభ ఇంచార్జ్ కాంగ్రెస్ జువ్వాడ నరసింహారావు గారు, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి ఏడో తేదీన పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 11:**

మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో జనవరి 7, 2026, తేదీన చెన్నూరు శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రారంభించిన సులాబ్ కాంప్లెక్స్ పనులు నేటికీ ప్రారంభం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, భీమారం మండల కేంద్రంగా 2016 సంవత్సరంలో ఏర్పడింది, మంచిర్యాల జిల్లాలోనే భీమారం అతిపెద్ద గ్రామపంచాయతీగా, చుట్టూ 20 గ్రామాలకు ప్రధాన కేంద్రంగా ఉన్నది, కానీ నేటి వరకు సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో, మహిళ ప్రయాణికులు, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అనేక విధాలుగా కృషి చేస్తున్న, ఇక్కడ మాత్రం పరిస్థితి వేరే విధంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజలకు సులబ్ కాంప్లెక్స్ అందుబాటులోకి తీసుకురావాలని, గతంలో భీమారం మండల సర్వేయర్ గా విధులు నిర్వహించిన నాగరాజుగౌడ్ ఇది ప్రభుత్వ స్థలమని నిర్ధారించడం జరిగిందని, అలాంటప్పుడు ఎందుకు పనులు ముందుకు వెళ్తలేవు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# బహుజనల జీవితాల కోసం పూలే చేసిన కృషి వెలకట్టలేనిది : కుమ్మరి రాజు

**మల్కాజిగిరి 11 ఏప్రిల్ (జనసముద్రం న్యూస్)**




మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ చౌరస్తాలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ

ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించి వారికి కొత్త దారులు చూపిన మహనీయుడు పూలే అని అన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సమానత్వ సమాజం ఏర్పడుతుందని, యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రషీద్, శ్రీనివాస్ చారి, కే. లక్ష్మణ్ రావు, కనమల నాగరాజ్, బహుజన సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి బీసీ సమస్యలపై రిప్రజెంటేషన్

బీసీ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని శుక్రవారం రోజు వారి నివాసంలో కలిసి బీసీ సమస్యలపై చర్చించి అనంతరం రిప్రజెంటేషన్ సమర్పించిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు గారు, జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు 1: ప్రత్యేక కమిషన్ ద్వారా జనాభా గణనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శాస్త్రీయ కుల గణనను నిర్వహించాలి. 2: ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే, బీసీలకు జనాభా దామాషా మీరకు రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలి 3: దీజలలోని యాచక , సంచార జాతులు, అర్ధ-సంచార జాతులు మరియు సేవా-సామాజిక వృత్తులతో సహా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చూసేందుకు, దీజ రిజర్వేషన్లను విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో ా, దీ, జ, ఐ గ్రూపులుగా వర్గీకరించాలి. 4: రాష్ట్రంలోని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అయినా శాసనసభలలో 33 శాతం మరియు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కోసం కేంద్రాన్ని ఒప్పించి, దానికి సంబంధించిన మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలి. 5: శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటు ఆమోదించిన “మహిళా రిజర్వేషన్ చట్టం”ను, ఓబీసీ మహిళలకు ఉప-కోటా కల్పించే సవరణతో పాటు, సార్వత్రిక ఎన్నికలకు అమలు చేయాలి. 6: కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. ఓబీసీ ఉప ప్రణాళికను సిద్ధం చేసి, దానికి అనుగుణంగా ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలి. ఆ నిధులను ప్రత్యేక నోడల్‌కు కేటాయించాలి. 7. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే సుప్రీంకోర్టు పరిమితిని ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకురావాలి. 8. ఆయా రాష్ట్రాల్లోని జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ పెంచుకునేలా పెంచుకున్న రిజర్వేషన్ కు రాజ్యాంగ న్యాయపర అడ్డంకులు రాకుండా రాజ్యాంగం షెడ్యూలు 9లో చేర్పించాలి ఈ రిజర్వేషన్ ప్రక్రియ మొత్తం కేంద్ర ప్రభుత్వం చే పూర్తి చేయించాలి9. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణాలలోని పేదలకు 10 శాతం జుఔా రిజర్వేషన్ ఇచ్చినట్లే, రాజ్యాంగ సవరణ ద్వారా అయినా సరే, దీజల జనాభాకు దామాషా నిష్పత్తి ప్రకారం అన్ని రాష్ట్రాలకు రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి. 10. ఇతర తరగతుల రిజర్వేషన్లకు అడ్డంకి కానప్పటికీ, ఓబీసీలకు రిజర్వేషన్ల అమలుకు అవరోధంగా ఉన్న క్రీమీ లేయర్ నిబంధనను తొలగించాలి. 11. 2029



నాటికి దేశవ్యాప్తంగా శాసనసభలలో ఓబీసీలకు, ఓబీసీ మహిళలకు వారి జనాభాకు అనుపాతంలో రిజర్వేషన్లు కేటాయించి, ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలి. 12. మరో ఎన్నికల వాగ్దానమైన దీజల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని సమర్థవంతంగా రూపొందించి, శాసనసభ వెంటనే ఆమోదించాలి. 13. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల ఉద్యోగాల నియామకంలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. 14. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలి. 15. రాష్ట్ర ఎన్డీఏ కూటమి 50 ఏళ్లు పైబడిన బీసీ ప్రజలందరికీ తక్షణమే సామాజిక పింఛన్లు అందించాలి, ఇది మరో ఎన్నికల వాగ్దానం. 16. రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్ల తనిఖీ కోసం ఏర్పాటు చేసిన సంయుక్త కార్యాచరణ కమిటీలో బీసీ సంఘాల ప్రతినిధులకు అవకాశం కల్పించాలి. 19. రాజధాని అమరావతిలో మహాత్మా జ్యోతిబా ఫూలే-సావిత్రిబాయి ఫూలేల పేరిట అన్ని సౌకర్యాలతో “స్మృతి వనం” నిర్మించి, దానిని ప్రపంచ స్థాయి అద్భుతాలలో ఒకటిగా మరియు భారతదేశానికి ఆదర్శంగా నిలపాలి. 20. ప్రస్తుతం ప్రైవేట్ భవనాలలో నడుస్తున్న 450 హాస్టళ్ల స్థానంలో శాశ్వత ప్రభుత్వ భవనాలను నిర్మించాలి. 21. బీసీ సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న 384 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. 22. హాస్టల్ విద్యార్థులకు కొత్త మెనూతో పోషకమైన ఆహారాన్ని అందించడానికి, పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా ఆహారం మరియు సౌందర్య సాధనాల ఛార్జీలను పెంచాలి. 23. విద్యా మాత, సాంఘిక సంస్కర్త అయిన సావిత్రిబాయి ఫూలే జన్మదిన వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. 24. ప్రతి జిల్లాలో శాశ్వత ప్రభుత్వ భవనాలలో అన్ని సౌకర్యాలతో ఉచిత డిఎస్సి కోచింగ్ కేంద్రాలను నిర్వహించాలి. 25. ఆర్థికంగా అభివృద్ధి చెందాలనుకునే ఔత్సాహిక బీసీ పారిశ్రామికవేత్తలకు, ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే అన్ని ప్రోత్సాహకాలను అందించాలి. 26.



గతంలో మీ ప్రభుత్వం ఆమోదించిన జ్యోతిరావు ఫూలే బీసీ భవనాలను, ఐదు కోట్ల రూపాయల బడ్జెట్‌తో రెండు ఎకరాల స్థలంలో 26 జిల్లాల్లో పూర్తి సౌకర్యాలతో పూర్తి చేయాలి. 27. మహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాలలను ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున, అన్ని సౌకర్యాలతో కూడిన శాశ్వత ప్రభుత్వ భవనాలలో నడపాలి. 28. ఏసీబీ/విజిలెన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి, మరియు వృద్ధాప్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వారి పదవీ విరమణ ప్రయోజనాలను త్వరగా పొంది, పూర్తి పెన్షన్ అందుకునేలా సహాయం చేయాలి. 29. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు, మొత్తం 26 జిల్లాలలో, ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున “మహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాల”ను స్థాపించాలి. 30. దీజ స్టడీ సర్కిల్‌లను బలోపేతం చేయడానికి మరియు వాటిలో నిరంతర ఉచిత కోచింగ్ కార్యక్రమాలను నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలి. 31. రాష్ట్ర కేంద్రంలో విజయవాడలోని గొల్లపూడిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక “సివిల్స్ కోచింగ్ సెంటర్” తరహాలో రాయలసీమ, ఉత్తరాంధ్రలలో ప్రాంతీయ సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. 32. మండల్ కమిషన్ సిఫార్సులన్నింటినీ అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలి. జనాభాలో సగానికి పైగా ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీల సమగ్ర అభివృద్ధితో పాటు, విద్య, ఆరోగ్య సంరక్షణ, రహదారులు, శాస్త్ర-సాంకేతికత, వాణిజ్య-వాణిజ్యం మరియు పారిశ్రామిక రంగాల అభివృద్ధి ద్వారా మాత్రమే భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపవచ్చు. తదితర అంశాలపై ...ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ గారు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయశ్రీ ట్రెజరర్ కన్నా మాస్టర్ రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగుందుల శ్రీనివాస్ యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ సరళ దేవి మేక వెంకటేశ్వర్లు మహారాష్ట్ర నుంచి బాబురావు తల్వాయి, సచిన్ రాథోడ్ తదితర నాయకులు పాల్గొన్నారు....

## బాణాసంచా నిల్వ కేంద్రంలో అగ్ని ప్రమాదం... కాలి బూడిదైన క్రేకర్లు



**నెల్లూరు, ( నాయుడుపేట) ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మునిరత్నం నగర్ సమీపంలో బాణాసంచా నిల్వ కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవించి కాలి బూడిదైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. నాయుడుపేట నుండి- మల్లాం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు సమీపంలో పలు రకాల పేలుడు సంభవించే క్రాకర్స్ దుకాణం ఉంది. పరిసర ప్రాంతాల నుండి పలు కార్యక్రమాలకు ఇక్కడ నుండి కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. ఏం సంభవించిందో! ఎలా జరిగిందో కానీ! రాత్రి 10 గంటలపై టపాసులు నిల్వ ఉన్న ఉగాది నుండి పొగలు వెలువడుతున్న సంఘటనను చూసినవారు పోలీసు సమాచార కేంద్రం100 దయల్ చేసి సమాచారం. వెంటనే స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం చేరవేశారు. రోడ్డుపై వాహనాలను రాకుండా కట్టడి చేశారు. పలు ప్రాంతాల నుండి అగ్నిమాపక కేంద్రాలు చేరుకొని ప్రమాదం జరగకుండా మంటలను అదుపు చేశారు. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో అధికారులు ఊపిరి పెంచుకున్నారు. ఈ ప్రమాద సంఘటనలో సుమారు నాలుగు లక్షల రూపాయలు పైన నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఏదేమైనా పేలుడు సంభవించే టపాసుల దుకాణం నిత్యం ప్రజల సంచరించే రహదారి ప్రక్క ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు చొరవ చూపి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజల ప్రమాదాల బారిన పడకుండా ప్రజాసంచారం లేని ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కూడా అంటున్నారు. ప్రమాద సంఘటనపై నాయుడుపేట పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న తక్షణమే డిఎస్పి చెంచు బాబు పోలీస్, అగ్నిమాపక శాఖను అప్రమత్తం చేసి అదుపు చేశారు.

## జిసిసిల గమ్యస్థానంగా హైదరాబాద్

:మంత్రి శ్రీధర్ బాబు

ప్రపంచంలోని దిగ్గజ ఫైనాన్స్ సంస్థలన్నీ తమ గ్లోబల్ సామర్థ్య కేంద్రాల(+జజ) ఏర్పాటుకు హైదరాబాద్ నగరాన్ని గమ్యస్థానంగా ఎంచుకున్నాయని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. నైపుణ్యాలతో కూడిన టేలెంట్ పూల్, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ సమస్య లేని రోడ్లు, అందుబాటులో ఉండే అద్దెలు ప్రముఖ కంపెనీలని ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. న్యూయార్క్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే పికో టెక్నాలజి (ౖా×జూ ుఎఛ్షశ్రీశ్రీశ్రీస్త్రఎ) సంస్థప్రతినిధులు శనివారం నాడు బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఫైనాన్సియల్ మార్కెట్ కు సంబంధించిన సేవలు అందించే పికో టెక్నోలజీ

## ఘనగా శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (జనసముద్రం)**







హుజురాబాద్ శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్స్ విద్యార్థులకు ఈ రోజు హుజురాబాద్ సాయిరూప ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు కళాశాల కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వారి కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంపొందించుకొని మంచి ఉద్యోగశీ సంపాదించుకొని వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలనీ చెప్పడం జరిగింది అలాగే కళాశాల ప్రిన్సిపాల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఫీ రెంబుర్స్మెంట్ రాకున్నా విద్యార్థులనుండి ఎటువంటి ఫీజు తీసుకోకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యానందిస్తున్న ఎక్కకా కళాశాల శ్రీ వాగ్దేవి కళాశాల కావున విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తిరులై జీవితం లో మంచి స్థాయి లో స్థిరపడాలన్నారు, తరువాత కళాశాల లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది, చివరగా విద్యార్థుల నృత్యాలతో ఘనగా తృతీయ సంవత్సరాం విద్యార్థులకు విడుకొలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో విద్యార్థినివిద్యార్థులతో పాటు అధ్యాపకులు కొలిపాక రమేష్, రామరాపు భద్రయ్య, వేముల శ్రీనివాస్, చందా వెంకటేష్, సురేష్, మేకల నవీన్ కుమార్, శ్రీనివాస్, స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉపాధ్యాయునికి అండగా నిలిచిన డిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా



**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం ఏప్రిల్ 11.**

ఇటీవల సర్పంచ్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన తోటి ఉపాధ్యాయుడు కుంజ శ్రీనివాస్ ఎస్ జి టి ఆదిలక్ష్మీపురం కొత్తగూడెం మండలం ఉపాధ్యాయున్ని ఈ రోజు 11 న తమ ఇంటికి వెళ్ళి స్వయంగా పరామర్శించిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ కొత్తగూడ.గంగారం మండలాల కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి ఆర్థికంగా తోడ్పడేందుకు తమ యూనియన్ తరుపున కలెక్ట్ చేసిన 27.850 రూపాయల సహాయాన్ని ఫ్రూట్ ను జిల్లా అధ్యక్షులు నెలుట్ల భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు తక్షణమే ప్రభుత్వం నగదు రహిత హెల్త్ కార్డులను కోటి రూపాయల ఇన్సూరెన్స్ ను కూడా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే డి టి ఎఫ్ శ్రేణులు కుంజ శ్రీనివాస్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా వ్యక్తం చేస్తూ వారికి మనోధర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాట్ల పొట్టయ్య మండల ప్రధాన కార్యదర్శులు తేజ్ మేలాల్ చాట్ల నాగేశ్వరరావు గంగారం మండల అధ్యక్షులు శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి లక్కాకుల రమేష్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు దశరథ్ కుమార్. కోటి. వాసం ప్రభాకర్ వాసం ప్రమీల.ధనసరి లక్ష్మణ్ బానోతు వెంకన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## డిండిలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహణ

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం (1)లో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు,1000 రోజుల కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.గర్భం దాల్చినప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు ఉండే కాలమును 1000 రోజులుగా గుర్తిస్తారని,ఈ కాలంలో గర్భిణీ స్త్రీలు,బాలింత లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పోషక ఆహారం గురించి వివరించారు.గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రంలో తీసుకునే ఒకపూట సంపూర్ణ భోజనం గురించి ఈడిడి సమీపంలో గర్భిణీలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించాలని,ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని,ఇతర ఆరోగ్య పరీక్షల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రుక్సానా,ఆశా వర్కర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, మంగమ్మ ,ఆయా నాగమణి, గర్భిణీలు,తల్లులు వెంకటమ్మ,బాలమ్మ,సుకన్య, సునీత,రజిత,వెంకటమ్మ,లక్ష్మీ, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జై భవాని హిందూ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన రాధా మనోహర్ దాస్

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధిఏప్రిల్ 12**

కూకట్పల్లి సుమిత్ర నగర్ లో జై భవాని హిందూ సమ్మేళనం కార్యక్రమం శనివారం రోజున



ఘనంగా జరిగింది. కాషాయ జండాలతో యువత కాలనీ పరిసరాలలో నిర్వహించారు. శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం నందు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లలితా సహస్రనామ స్తోత్రం పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత శ్లోకాలు, సంస్కృతి కార్యక్రమాలతో ఆ ప్రాంతం అంతా శోభాయమనంగా అలరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భగవద్గీత ప్రచారకులు రాధా మనోహర్ దాస్ పాల్గొని జ్యోతి ప్రచురణ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని మనం కాపాడితే ఆ ధర్మమే మనలని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, డాక్టర్ వంశీ రెడ్డి, శ్రీనివాస్, అనిల్, ప్రసాద్ కొండల్ రావు, లింగం, ఉష, తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీస్: అక్రమ ఈ-సిగరెట్ల రాకెట్ గుట్టురట్టు -- ముగ్గురు నిందితుల అరెస్ట్

2026: కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (ఖైరతాబాద్ జోన్) బృందం, నాంపల్లి పోలీసులతో సమన్వయం చేసుకుని, విశ్వసనీయ సమాచారం మేరకు జరిపిన దాడిలో నిషేధిత ఎలక్ట్రానిక్ సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఘటన వివరాలు: పక్కా సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ బృందం నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బజార్ఘాట్, ‘ఏ’ బ్యాటరీ లైన్ సమీపంలో నిఘా ఉంచింది. ఈ ఆపరేషన్ సమయంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు:మొహమ్మద్ అహ్మద్: ద్విచక్ర వాహనం (నెం. ూ13ఙ-9717)పై 180 నిషేధిత ఈ-సిగరెట్లను సరఫరా చేస్తుండగా పట్టుబడ్డాడు.మొహమ్మద్ అస్జాద్ రజా ఏ అర్హాన్: వినీత్ మంత్రి ఆదేశాల మేరకు ఈ నిషేధిత సరుకును స్వీకరించడానికి వచ్చి పట్టుబడ్డాడు.నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు, పోలీసులు అత్తాపూర్, ఉప్పరపల్లిలోని వినీత్ మంత్రి నివాసంపై దాడి చేశారు. అతనిని అరెస్ట్ చేయడంతో పాటు, అతని వద్ద నుండి భారీ మొత్తంలో నిషేధిత ఈ-సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.నేర పద్ధతి:విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. వినీత్ మంత్రి మరియు అస్జాద్ రజా కలిసి వాట్సాప్ మరియు టెలిగ్రామ్ గ్రూపులను సృష్టించి వినియోగదారులతో సంప్రదింపులు జరిపేవారు.ఆర్డర్లు: సోషల్ మీడియా గ్రూపుల ద్వారా స్టాక్ వివరాలను పంపి ఆర్డర్లు స్వీకరించేవారు.చెల్లింపులు: ఫోన్ పే (నెం. 9700975150) ద్వారా నగదు స్వీకరించేవారు.రవాణా: ఆర్డర్ చేసిన వస్తువులను రాపిడో (ఘుజూఆుఔ) మరియు పోర్టర్ (ౄశీతీవతీ) వంటి డెలివరీ సర్వీసుల ద్వారా పంపేవారు.మూలం: ఢిల్లీకి చెందిన అంకిత్ అనే వ్యక్తి నుండి పార్శిల్ సర్వీస్ ద్వారా వీరు ఈ సరుకును భారీగా కొనుగోలు చేస్తున్నట్లు తేలింది.అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు:మొహమ్మద్ అహ్మద్ (36): సేల్స్ మ్యాన్, ఎస్.ఆర్. నగర్ నివాసి.మొహమ్మద్ అస్జాద్ రజా ఏ అర్హాన్ (30): వెల్డింగ్ పని, అఘాపురా, నాంపల్లి నివాసి.వినీత్ మంత్రి (33): ప్రైవేట్ ఉద్యోగి, అత్తాపూర్, ఉప్పరపల్లి

# జనగణన 2027కు ముగిసిన తొలిదశ శిక్షణ






**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 11/ జనసముద్రం న్యూస్ :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మే 1 నుండి 31 వరకు జరగనున్న 'జనగణన 2027' ఫేస్-1 కార్యక్రమానికి సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల మూడు రోజుల శిక్షణ శనివారంతో ముగిసింది. ఏప్రిల్ 9 నుండి 11 వరకు జరిగిన శిక్షణలో చివరి రోజు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించారు. 'హెచ్ ఎల్ ఓ యాప్' ద్వారా ఇంటింటి సర్వే చేపట్టి ట్రయల్ రన్ నిర్వహించారు. పక్కాగా వివరాల నమోదుపై అధికారుల పర్యవేక్షణలో సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.

# ధీబిఎఫ్ఆధ్వర్యంలో జరిగిన.. మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి





**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఏప్రిల్ 11;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం లోని ధర్మవరం గ్రామం లో ధీబిఎఫ్(దళిత బహుజన ఫ్రంట్) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా పూణే లో జన్మించారు. తండ్రి గోవిందరావు పూలే,తల్లి చిమ్నబాయి, 'మాలి' కులమునకు చెందిన వారు. పీస్వాల పరిపాలన కాలములో పూల వ్యాపారం చేయుట వలన ఇంటి పేరు పూలే గా పిలువబడింది. 19వ శతాబ్దానికి చెందిన భారతీయ సంఘ సంస్కర్త, సమాజంలోని కులవివక్ష, మూఢ నమ్మకాలు, అంటరానితనానికి,వ్యతిరేకం గా, పోరాడిన ధీరుడు,స్త్రీ విద్య, దళిత మరియు బహుజనుల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలనం కోసం,అయన భార్య సావిత్రిబాయి పూలే తో కలసి సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి, బాలికల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. "గులాంగిరి, పురోహిత్యం యొక్క బండారం, సేద్యగాడి చెర్నా కోలా" మొదలైన రచనలు సమాజం లోని వెనుకబడిన ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం, అయన చేసిన సేవలకు1888వ సం. లో "మహాత్మా మహానుభావుడు" అనే బిరుదు ను విఠ్రావు క్రిష్ణ జీవం దేకర్ ప్రధానం చేశారు. కుల రహిత, లింగ సమానత్వం ఉన్న సమాజస్థాపనే అయన ఆశయం. 1890నవంబర్ 28న మహానుభావుడు మరణించారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలని దళిత బహుజన ఫ్రంట్ పల్నాడుజిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె మధుసూదనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూడల దుర్గారావు, దుర్గ, నాగార్జున పాల్గొన్నారు.

# జలధార' ప్రాజెక్టుపై అవగాహన సదస్సు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 11/ జనసముద్రం న్యూస్ :**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఎం. భారతి ఆధ్వర్యంలో 'జలధార' ప్రాజెక్టుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టి, భూగర్భ జలమట్టాన్ని పెంచడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. దీనివల్ల బోరు వేస్తే మూడు అడుగుల లోపే నీరు పడేలా నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. మండలంలో ప్రస్తుతం 8 చెరువులను గుర్తించడం జరిగిందని, నల్గొండలో ఒకటి, చీపురుపల్లిలో రెండు, నాగంపల్లిలో ఐదు చెరువులు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 645 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అనంతరం 'ఏపీ రిమ్స్' యాప్‌పై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సత్యవతి, ఇరిగేషన్ ఏఈ శివరామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 11/జనసముద్రం న్యూస్ :**
ఎంపీడీఓ కార్యాలయం నందు శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం. భారతి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం భారతి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతిఒక్కరూవిద్యకుప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో ఏపీఓ సత్యవతి, ఇరిగేషన్ ఏఈ శివరామకృష్ణ, టైపింగ్ ఆపరేటర్ సతీష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన జ్యోతీ రావు పూలే జయంతి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 11;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని విద్యుత్ అధికారులు డివిజన్ ఆఫీస్ ఆవరణ లో జ్యోతిరావు పులే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు జ్యోతీ రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాచర్ల డివిజన్ విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# ఫైల్ నెంబర్ 1 ఫోటో రైట్ అప్. కార్యక్రమంలో పాల్గొన్న యువసేన. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు.



**నెల్లూరు,(ముత్తుకూరు) ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం తాళ్లపూడి వద్ద శనివారం ఎం వి వి ఆర్ యువసేన మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నిర్వహించారు. అదేవిధంగా కొంతమంది గిరిజన కుటుంబాలకు అన్నదానం కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, యువసేన నిర్వాహకులు, గ్రామస్తులు, అనుబంధ సంఘాలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు: టిడిపి మండల కన్వీనర్ బండ్లపల్లి కుళ్లాయప్ప



**జనసముద్రం న్యూస్ నార్పల ఏప్రిల్ 11**
నార్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి మండల కన్వీనర్ బండ్లపల్లి కుళ్లాయప్ప, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు జాఫర్ వలి మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతంపోరాడిన మహనీయుడు అని తెలిపారు. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ఎంతో ప్రాసంగికమని అన్నారు.
యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మహేష్ నాయుడు, మాజీ కన్వీనర్ ఎర్రినాగప్ప, క్లస్టర్ ఇంచార్జ్‌లు పి.ఎల్. లక్ష్మీనారాయణ, బొగ్గు నారాయణస్వామి, యూనిట్ ఇంచార్జ్‌లు వెంకటేష్, నాగభూషణ, తలారి హరీష్, నడిమింటి రాము, ఐటీడీపీ అశోక్, నాగర్జున, చక్రవర్తి, ఓబులేసు, అంకన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 11;**
బహుజన ఉద్యమకారుడు, సామాజిక సంస్కర్త, మహిళా విద్యా వ్యాప్తి కోసం, అణ గారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, బహుజన వర్గాల కోసం పోరాడిన యోధుడు వెనుకబడిన వర్గాల కోసం వారి అభ్యుదయ కోసం కృషి చేసిన మహనీయుడు సంఘసంస్కర్త. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో పూణేలో 1827న ఆయన ఏప్రిల్ 11వ తారీఖున జన్మించడం జరిగింది. ఆయన చిన్నతనం నుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ సమాజంలో మనిషి జీవించాలంటే చదువు ఎంతో ప్రాముఖ్యమైనదని చెప్పి, తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో సంవత్సరంలో పాఠశాలలు స్థాపించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అందరికోసం పాటుపడిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే. థామస్ వెయిట్ రాసిన "మానవ హక్కులు" అనే పుస్తకానికి ప్రేరేపితై ఈ సమాజంలో మన హక్కు మనం తెలుసుకోవాలి. సతీసహగమనం, కుల వివక్ష, వ్యతిరేకంగా, సమానత్వం కోసం ఆయన కృషి చేశారు. అంటరానితనం, పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త, ఆయనకు బిరుదులు, సామాజిక సేవకు గుర్తింపుగా 1888లో ముంబైలో మహాత్మా అనే బిరుదు ఇచ్చారు, సాహిత్యంలో గులాం గిరి అనే పుస్తకం రాయడం జరిగింది. అణగారిన వర్గాల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే. అణ గారిన వర్గాల హక్కుల కోసం. సత్యశోధక సమాజం అనే సంస్థను స్థాపించడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు మాచర్ల రామారావు, బొల్లెద్దుల యేసుపాదం, అచ్చిబాబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ భారీ దోపిడి.

## శాసనమండలి సభ్యులు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్.




**నెల్లూరు, ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, పట్టణాభివృద్ధి మంత్రి అయిన పొంగూరు. నారాయణ అడ్డుపెట్టుకొని అతని అండదండలతో అనుచరులైన కాంట్రాక్టుల పేరుతో కోట్ల రూపాయలు నిలువు దోపిడీ చేస్తున్నారని శాసన మండల సభ్యులు, వైఎస్ఆర్సిపి నెల్లూరు పట్టణ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంత్రి నారాయణ పై విరుచుకబడ్డారు.ఆయన పట్టణంలోని రాంజీ నగర్ లో తన క్యాంపు కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

నారాయణ అంటే తనకు గురువుతో సమానమని అయినప్పటికీ తన అనుచరులతో కలిసి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో భారీ దోపిడికి స్కెచ్ చేశారని ఎమ్మెల్సీ తీవ్రస్థాయిలో ధ్వజం ఎత్తారు. మా హయాంలో మొక్కకు 750 కి నాటాం. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మొక్క నాటడానికి 5000 పెంచడానికి, 7000 ఖర్చులకి మొత్తం కలిసి 12000 48 వేల చెట్ల పెంపకంతో 60 కోట్ల రూపాయలు దోచేస్తున్నారన్నారు. రోడ్లు తవ్వి నాటడంతో 7000 రూపాయల ఖర్చు అవుతుందని వారంటున్నారు. రోడ్లు తవ్వకుండానే మొక్కలు నాటే మని మంత్రి అనుచరులు బిల్లులు డ్రా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తాను దీనిపై స్వయంగా పట్టణ మొత్తం తిరిగి వారం రోజుల నుంచి డేటా మొత్తం సేకరించానని, ఎవిడెన్స్ తో సహా తన దగ్గర డేటా ఉందని ఆయన అన్నారు. మంత్రి నారాయణ ఎన్ టీవీ ఛానల్ ని అడ్డం పెట్టుకొని తన ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాజధాని నగరమైన అమరావతిలో వేల కోట్ల రూపాయలు నిలువు దోపిడీ జరుగుతుందని ఆయన స్క్రీన్ టీవీ ద్వారా పత్రికా విలేకరులకు వివరించారు. నగరంలో నగరం 48 వేల చెట్లను నాటాలని ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇప్పటికే నగరంలో 14740 చెట్లను నాటి బిల్లులకు మంజూరు చేశారు అన్నారు. కేవలం ఆయన అనుచరుల కోసమే కార్పొరేషన్ ఎన్నికల దగ్గర దగ్గర పడడంతో ఆయనకు, ఆయన అనుచరులకు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ జోబీలను నింపుకోవడం మంత్రి నారాయణ కు తగునా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తన గురువు లాంటి నారాయణకు తాను సూచించేది ఏందంటే ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేయటం, తన అనుచరులకు కట్టబెట్టడం మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
అంతకుముందు జ్యోతి రావు పూలే ఆయన జయంతి సందర్భంగా పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

## పాల్గొన్న యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్



**ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మూడు రోడ్ల కూడాలి నందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు లక్కిరెడ్డి పల్లె టిడిపి నాయకుల తో ఘనంగా నిర్వహించి అయన చిత్ర పాఠానికి నివాళు లు అర్పించిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్

**ఈ సందర్బంగాఆయన మాట్లాడుతూ**

(1827-1890) 19వ శతాబ్దపు ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు విప్లవకారుడు. స్త్రీ విద్య, కుల నిర్మూలన, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, ముఖ్యంగా సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల పాఠశాల స్థాపన చరిత్రలో నిలిచిపోయిందని అయన పోరాటాన్ని, సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆశయాలను స్మరించుకుంటారు. సామాజిక దార్శనికుడు పూలేను ఆధునిక భారత సామాజిక విప్లవ దార్శనికుడిగా, కుల వివక్ష, అణచివేతపై పోరాడిన వ్యక్తిగా కీర్తిచారు విద్యకు ప్రాధాన్యత సామాజిక న్యాయానికి విద్యే మార్గమని నమ్మిన ఆయన, స్త్రీల విద్య కోసం ప్రత్యేక కృషి చేశారన్నారు
ఈ కార్యక్రమం లో నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్,బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ్ భాస్కర్,హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,జేకే టైలర్, పఠాన్ సాదుల్ల, గోర,చిర్ల సుధాకర్ యాదవ్, అశోక్, వై యస్ రమణ, వల్లెపు నాగార్జున, బసయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి శనివారం దాతల సహాయంతో పేదల ఆకలి తీరుస్తున్న అన్నప్రసాద ట్రస్ట్

## అన్ని దానాల లో మిన్న అన్నదానం నారాయణ సేవా పుణ్య కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 11;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం మహా అన్నదానం కార్యక్రమమునకు ఈరోజు దాతలుగా 150 మందికి సహకరించిన వారు ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి ఓపిచర్ల, లక్ష్మీ నరసింహా మార్బుల్స్ నరసరావుపేట రోడ్డు కారంపూడి, మరో 150 మందికి కీర్తిశేషులు యేచూరి సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు యేచూరి అన్నపూర్ణమ్మ కుమారుడు యేచూరి ఫణేంద్ర ధర్మపత్ని ప్రియాంక మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, చిట్టిప్రోలు పూర్ణచంద్రరావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, గుండా ప్రసన్న, పల్లా పద్మ, సూరే. గీత, బళ్లారి పార్వతి, కోట వరలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి వెంకాయమ్మ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే కు ఘన నివాళులు అర్పించిన రొండి ఆంజినేయులు





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 11;**
ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు.
విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు.
ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషిచేద్దాం అని వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇన్చార్జ్ రొండి ఆంజనేయులు అన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**జనసముద్రంన్యూస్,మాచర్ల, ఏప్రిల్ 11;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 23వ వార్డు నందు వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణం చేయించి, భక్తులకు అన్న ప్రసాదాలను అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, పంగులూరు పుల్లయ్య, వజ్రం నాయక్, రాజారత్నం మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు







**నెల్లూరు, ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని బాలాజినగర్ పూలే బొమ్మ కూడలి వద్ద పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు.

## శ్రీ కాల గంగమ్మ తిరుణాల లో బండలాగుడు పోటీలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 11:**
మండలం మలకాటపల్లి క్రాస్ వద్దచెరువు కట్టపైన వెలసిన శ్రీ కాల గంగమ్మ తిరుణాల మహోత్సవంసందర్భంగా ఈ నెల 12 తేదీన ఆదివారం మూడు గంటలకు బండలాగుడు పోటీలుఉంటాయని ఆలయ కమిటీసభ్యులు తెలియజేశారు.
వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశారు. గెలిచిన వారికివరుసుగా సుబ్బారెడ్డిమొదటిబహుమతి 60000 రెండవబహుమతి కూండ్ల ఓబుల్ రెడ్డి40 వేలు మూడో బహుమతి మోదుగుల రామ నర్సింహులు 30000 మోదుగులచిన్ననరసింహులు తిరుపాలు కలిసి।20000 తేలూరు వెంకట శేషారెడ్డి 10000 ఆయపాటి నారాయణ5000 అందిస్తున్నారు. ఆసక్తి గలవారు పాల్గొనాలని తెలియజేస్తున్నారు.



## నెల్లూరు కలెక్టర్కు సీఎం ప్రశంసలు

**నెల్లూరు, ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంస శుక్లా ను రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మరోసారి చంద్రబాబు నుంచి ప్రశంసలు లభించాయి. రైతులకు ఇచ్చే పట్టాదారు పాసుపుస్తకాలు ఏడాదిలోపు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు ఆదేశించడం జరిగింది. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని అధికారులను నెలలో నాలుగు సార్లు గ్రామానికి పంపి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. ఇదే విధానాన్ని రాష్ట్రంలోని అందరూ అనుసరించాలని ఇతర కలెక్టలను సూచిస్తూ శనివారం జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.

## మహాత్మా పూలే అడుగు జాడల్లో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లాప్రతినిధి**
నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శనివారంమహాత్మా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల ఆర్థిక మరియు రాజకీయ ఎదుగుదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. మహాత్మా పూలే ఆశించిన సామాజిక సమానత్వం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.
మహిళా విద్యే సామాజిక మార్పుకు అసలైన పునాది అని నమ్మిన పూలే దంపతుల కృషి నేటికీ ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. కుల వివక్ష లేని సమాజం కోసం మహాత్మా పూలే సాగించిన పోరాటం దేశ చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసిందని ప్రశంసించారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన పూలే స్ఫూర్తితోనే కోవూరు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె వెల్లడించారు. సమాజంలో అసమానతలను తొలగించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే మహాత్మా పూలే కి సమర్పించే అసలైన నివాళి అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## కారంపూడి లో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద పంపిణీ





**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 11;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగినది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, సూరే ధనలక్ష్మి , బళ్లారి పార్వతి, ఊటుకూరి వాణి , వూటుకూరివెంకాయమ్మ,కోట వరలక్ష్మి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మట్టి మాఫియా కు అడ్డాగా వేములదీవి







**నరసాపురం,ఏప్రిల్11,జనసముద్రం,పశ్చిమగోదావరి జిల్లా**
పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం వేములదీవి గ్రామంలో మట్టి మాఫియా చెలరేగిపోతుంది. ప్రశ్నించిన వారిపై దురుసు ప్రవర్తనతో మాట్లాడుతూ అధికారులు మేము సరి చేసుకుంటాము మీ పని మీరు చేసుకోండి అంటూ బదులిస్తున్నారు. ఈ వ్యవహారం ఇలా నడుస్తుంటే సంబంధిత అధికారులు పనితీరు కూడా దానికి తగ్గట్టుగానే ఉంది అని స్థానిక ప్రజలు అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మట్టి మాఫియా వల్ల ఆర్ అండ్ బి రహదారులు సైతం పూర్తి స్థాయిలో ధ్వంసం అవుతున్నాయని రహదారి వెంబడి ఉన్న ఇళ్లల్లోకి ఇసుక చేరుతుందని రహదారి వెంబడి ఉన్న నివాసులు చెబుతున్నారు.
ఇప్పటికైనా ఉన్నతాధికారులు మట్టి మాపియని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వచ్చే ఏడాదిలోపు నెల్లూరు నగరంలో బీసీ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఆ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు







**నెల్లూరు, ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
శనివారం నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన భవనంలో భారత సామాజిక విప్లవానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే 200వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు పూలే చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళా విద్యకు పునాది వేసి, అణగారిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీల కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయాలని, ఇందుకోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.
నెల్లూరులో 2019లో 5.40 కోట్లతో బీసీ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి 70 లక్షల మేర పనులు కూడా మొదలు పెట్టినట్లు చెప్పారు. అనంతరం పనులు జరగలేదన్నారు. మళ్లీ తమ ప్రభుత్వ హయంలో బీసీ భవన్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే మంత్రి నారాయణ కోటి రూపాయలు అందించారని, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య తన విజ్ఞప్తి మేరకు రూ. 1.25 కోట్లు ప్రకటించారన్న ఎంపీ బీద మస్తాన్ రావు, తన ఎంపీ నిధుల నుంచి 1.25 కోట్లు మంజూరు చేస్తూ జాయింట్ కలెక్టర్ కు లేఖను అందించారు. మిగిలిన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘ నాయకులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తూ వచ్చే ఏడాది పూలే జయంతి నాటికి బీసీ భవన్ పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, వీటిపై బీసీలకు అవగాహన కల్పించి ఆర్థికంగా బీసీ వర్గాలు అభివృద్ధి చెందేలా అధికారులు, బ్యాంకర్లతో జిల్లా స్థాయిలో ఒక అవగాహన కార్యక్రమాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా కూడా సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్న బీద, త్వరలోనే వివిధ రకాల స్కీముల ద్వారా పలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి గల యువతకు అవగాహన కల్పిస్తూ, వారు నిలదొక్కుకునేలా ఆర్థిక సహాయం కూడా అందిస్తామని ప్రకటించారు. ప్రతి ఒక్కరు కూడా మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని తమ అభివృద్ధికి అన్ని విధాలా కారణమైన సమాజ అభివృద్ధి కూడా ఎంతో కొంత సేవ చేయాలని ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు పిలుపునిచ్చారు.
జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసించిన పూలే గారి ఆలోచనలు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను అనుసరించి సమానత్వ సమాజనిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలువురు బీసీ సంఘం నాయకులు పూలే జీవిత చరిత్ర విశేషాలను, సామాజిక అసమానతలు నిర్మూలన, స్త్రీ విద్య, సమాన అవకాశాల కోసం ఆయన చేసిన కృషిని వివరించారు. నెల్లూరు నగరంలో పెండింగ్ లో ఉన్న బీసీ భవన్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని, బీసీ కార్పొరేషన్ లకు నిధులు మంజూరు చేయాలని అధికారులను కోరారు.
తొలుత పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అతిథులు జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు.
అనంతరం బీసీ భవన్ నిర్మాణానికి రూ. 1.25 కోట్లు నిధులు మంజూరు చేస్తూ లేఖను ఎంపీ బీద మస్తాన్ రావు జాయింట్ కలెక్టర్ కు అందజేశారు.
మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బాలాజినగర్ పూలే బొమ్మ కూడలి వద్ద పూలే దంపతుల విగ్రహాలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మల, వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు తరపున ఇరాన్ మహిళలకు 1.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం.

**- వైజాగ్ లోని రెండు వక్ఫ్ బోర్డు సంస్థల ద్వారా ఆర్థిక సహాయం.**
**- ఇతర దేశస్తులకు కష్టకాలంలో అండగా ఉండటం మన బాధ్యత.**
**- వారికి ఎటువంటి సహాయం కావాలన్నా అందుబాటులో ఉండమని ఇన్స్పెక్టర్ ను ఆదేశించాం.**
**- సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, ఫరూక్ వల్లే ఇటువంటి మంచి పనులు చేయగలుగుతున్నాం.**
**- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్.**



**నెల్లూరు, ఏప్రిల్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
యుద్ధాల వల్ల తమ దేశంతో కమ్యూనికేషన్ లేకుండా పోయి ఏపీలోని వైజాగ్ లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు ఇరాన్ మహిళలకు ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వక్ఫ్ బోర్డు తరపున వారికి 1.50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి సమస్యలు తెలుసుకున్న అబ్దుల్ అజీజ్ వారిని వైజాగ్ లోని జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయానికి పిలిపించి, వారితో నెల్లూరు నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి వైజాగ్ లోని రెండు వక్ఫ్ సంస్థల నుంచి ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు తరపున ఇన్స్పెక్టర్ మరియు వక్ఫ్ సంస్థల మేనేజింగ్ కమిటీ చేతుల మీదుగా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, యుద్ధాల వల్ల ఏపీ లోని వైజాగ్ లో ఉండే ఇద్దరు ఇరాన్ మహిళలకు వారి దేశంతో కమ్యూనికేషన్ కట్ అయిందని తెలిపారు.
దానివల్లవారుఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు ప్రభుత్వాన్ని ఆశ్రయించగా జిల్లా కలెక్టర్ వారికి పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిధులను పేదవారి సంక్షేమానికి ఉపయోగించాలని, వైజాగ్ లోని రెండు వక్ఫ్ సంస్థల ద్వారా ఇరాన్ మహిళలకు 1.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. కుల మతాలు పక్కన పెడితే భారత్ కు ఇరాన్ కు అనాదికాలం నుంచి స్నేహం ఉందని గుర్తు చేశారు. భారతదేశంలో నాణ్యమైన విద్య దొరుకుతుందని వచ్చిన వారికి మనం సపోర్టుగా ఉండాలని కష్ట కాలంలో వారికి అండగా నిలబడాలని అన్నారు. ఇతర దేశాల్లో ఉంటూ వారి దేశాలతో కమ్యూనికేషన్ కట్ అవ్వటం ఎంతో దారుణమైన పరిస్థితి అని వీరికి మంచి రోజులు రావాలని అందరం ప్రార్థించాలని అన్నారు. ఆర్థిక సహాయం ఏకాక వారికి ఇంకేం సహాయం కావాలన్నా అందుబాటులో ఉండాలని తమ వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించామని తెలిపారు. ఇలాంటి మంచి పనులు చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు మంత్రులు లోకేష్, ఫరూక్ వల్లే నని అన్నారు. భారతదేశంలో ఇతర ప్రదేశాల్లో ఉన్న ఇరాన్ వాసులకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# అధునాతన సౌకర్యాలతో నాణ్యమైన వైద్య సేవలను విర్డ్ హాస్పటల్ సమర్ధవంతంగా అందిస్తోంది: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.





**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 11 ద్వారకాతిరుమల.**

అధునాతన వైద్య పరికరాలు, మోడరన్ ఆపరేషన్ థియేటర్లు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఎముకల సంబంధిత శస్త్రచికిత్సలు, కృత్రిమ అవయవాల పంపిణీ వంటి సేవలను విర్డ్ ఆసుపత్రి సమర్థవంతంగా అందిస్తూ అనేకమంది జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలోని ద్వారకాతిరుమల విర్డ్ హాస్పిటల్‌లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు , గుప్తా ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా క్యాలిపర్స్ ,కృత్రిమ అవయవాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు కలిగిన ఆసుపత్రి మన నియోజకవర్గంలో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. దివ్యాంగులకు ఎన్టీఆర్ వైద్య సేవ ఉంటే చాలు శస్త్రచికిత్సతోపాటు.. ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తోంది విర్డ్ హాస్పిటల్. ఉద్యోగుల ఆరోగ్య కార్డులపైనా వైద్యం అందిస్తోంది. మిగతా రోగులకు నామమాత్రపు రుసుముతో సేవలు అందిస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచీ శస్త్ర చికిత్సల కోసం రోగులు వస్తున్నారు. నామమాత్రపు ఛార్జీలతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నారన్నారు. అదేవిధంగా విర్డ్ హాస్పిటల్‌ను ద్వారకాతిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్సీతో అనుసంధానం చేసి తిరుమల దర్శనానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు, వైద్యులు, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి సేవల అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ నివృతి రావు , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ యేపూరి దాలయ్య , సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ ,మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి , జడ్పీటీసీ శ్యామ్యులు ,గుండుగొలనుకుంట సొసైటీ చైర్మన్ అద్దంకి రామ చంద్రశేఖర్ ,గుణ్ణంపల్లి సొసైటీ చైర్మన్ అక్కిశెట్టి సుధాకర్ ,శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతమనేని హనుమంతరావు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ , నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్ , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , డాక్టర్ భవ్య చందు ,హాస్పిటల్ నిర్వహణ,ట్రస్టీ సుధాకర్ రావు, మండల పార్టీ నాయకులు,తుంపాటి సత్యనారాయణ ,నాదెళ్ల వేణు , వెంకటేశ్వర రావు ,పోల్కంపల్లి అనిల్ ,

తిమ్మాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు,వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడుగా చుక్కా అంజనప్ప నియామకం



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడుగా చుక్కా అంజనప్పను నియామకం చేసినట్లు వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. చుక్కా అంజనప్ప చిన్నమండెం వాసి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ,చురుగ్గా పార్టీ కార్యక్రమాలలోనూ పాల్గొంటున్నారు. అతని సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడి గా నియమించారు.

పార్టీఅధినేతలకు కృతజ్ఞతలు తెలిపిన అంజనప్ప. తనను ఎస్ సి సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడుగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి,రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, ఎంపీ మిథున్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి, రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబు కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు కి తదితర పార్టీ అధినేతలకు చుక్కా అంజనప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాడలి తనపై ఎంతో నమ్మకంతో ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడి పదవి ఇచ్చిన పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చుక్కా అంజనప్ప ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి ఎస్ సి వర్గాలను మరింత దగ్గరకు చేర్చి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా కస్తూర్బా గాంధీ 157వ జయంతి కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్,తేదీ: 11-04-2026,ఎమ్మిగనూరు:**

ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త వారి కార్యాలయం, శిల్పా ఎస్టేట్‌లో భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, త్యాగమూర్తి కస్తూర్బా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించడం జరిగింది

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అజరామరమైన స్థానం సంపాదించిన మహనీయురాలని కొనియాడారు. కస్తూర్బా గాంధీ 1869లో గుజరాత్ రాష్ట్రం పోర్బందర్లో జన్మించారు. ఆమె చిన్ననాటి నుంచే సంప్రదాయబద్ధమైన కుటుంబంలో పెరిగినా 1882లో మహాత్మా గాంధీని వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం ఆమె జీవిత భాగస్వామిగా మాత్రమే కాకుండా స్వతంత్రంగా దేశ సేవలో అంకితభావంతో ముందుకు సాగిన గొప్ప నాయకురాలిగా ఎదిగారని పేర్కొన్నారు.

కస్తూర్బా గాంధీ దక్షిణాఫ్రికాలోనీ సత్యాగ్రహ ఉద్యమాల్లో పాల్గొని తన పోరాట జీవితాన్ని ప్రారంభించి, భారతదేశానికి వచ్చిన తరువాత అసహకార ఉద్యమం, సివిల్ డిసొబిడియన్స్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి పలు జాతీయోద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతూ అనేకసార్లు జైలు శిక్షలను అనుభవించిన ఆమె ధైర్యసాహసాలు మహిళలకు ప్రేరణగా నిలిచాయని అన్నారు.

మహిళల చైతన్యానికి కస్తూర్బా గాంధీ గారు చేసిన సేవలు అపారమని నాయకులు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను స్వచ్ఛత, ఆరోగ్యం, విద్య, స్వయం సమృద్ధి దిశగా నడిపించి, సమాజంలో మహిళల స్థాయిని పెంచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలకు సేవ చేయడంలో ఆమె చూపిన కరుణ, సేవాభావం మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఆమె కేవలం రాజకీయ ఉద్యమకారిణిగానే



కాకుండా, సేవా భావంతో కూడిన సమాజ సంస్కర్తగా కూడా నిలిచారని, అనాథలు, పేదలు, బాధితులకు ఆదరణగా నిలిచిన ఆమె జీవితగాథ నేటి తరాలకు మార్గదర్శకమని అన్నారు. మహిళలు సమాజంలో ముందుకు రావాలని, విద్యను సాధనగా చేసుకుని స్వయం ప్రతిభను పెంపొందించుకోవాలని ఆమె ఇచ్చిన సందేశం నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆమె సేవలను స్మరించుకుంటూ "కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (ఖ+దీఎ)"ను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు నాణ్యమైన విద్య అందించే కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.

ఈ విద్యాసంస్థలు వేలాది బాలికలకు విద్యా వెలుగులు నింపుతూ కస్తూర్బా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నాయని అన్నారు.

1944లో ఆమె పరమపదించినా, ఆమె సేవలు, త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని నాయకులు కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం, మహిళా సాధికారత కోసం, సమాజ సేవ కోసం ఆమె చేసిన కృషి యుగయుగాల పాటు గుర్తుండిపోతుందని తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని, మహిళల అభివృద్ధి, విద్యా విస్తరణ, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆమె చూపిన మార్గంలో నడవడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ & నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి నజీర్ అహ్మద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్ , చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకే శివప్రసాద్ , జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధుబాబు , పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి , పట్టణ కార్యదర్శులు అల్తాఫ్ , గురువ మాభాష , ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి , పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్ , నాయకులు డా. వీరాంజనేయులు , బనవాసి రాజ్ కుమార్ , షేక్ మహబూబ్ బాషా , కందనాతి దానియేలు తదితరులు పాల్గొని కస్తూర్బా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సూచిక బోర్డు ఏర్పాటు,



**జనసముద్రం న్యూస్ ,మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 11:**

నిజామాబాద్-జగదల్పూర్ జాతీయ రహదారి 63, మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్ పల్లి, వద్ద చెత్త కుప్పలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సూచిక బోర్డు, అనే వార్త ఏప్రిల్ 6 ఆరవ తేదీన జన సముద్రం న్యూస్ పత్రికలో ప్రచురించడంతో, స్పందించిన జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలుగులోకి తెస్తున్న జనసముద్రం న్యూస్ పత్రికకు పలువురు అభినందనలు తెలిపారు,

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 11 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం తాడేపల్లిగూడెం వాస్తవ్యులు దేవుళ్ల వెంకటేశ్వ రావు కుటుంబ సభ్యులు రూ. 1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏ ఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే.. యనమల మదన్ మోహన్.




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో తెలుగుతమ్ముల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు మరియు అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు జ్యోతిరావు పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. జ్యోతిరావు పూలే వారి జీవిత భాగస్వామి కస్తూర్బా గాంధీ తో కలిసి మహిళలు విద్యను అభ్యసించేందుకు పాఠశాల ప్రారంభించారని విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు.

సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశ సాధన కొరకు అందరం కృషి చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవిందు వెంకటేష్, అంజాద్ భాష, బిజెపి కృష్ణ, డీలర్ అన్వర్,సయ్యద్ మసూద్, చింతకుంటపల్లె బాబు,ముక్తార్ అహ్మద్, సయ్యద్ రిజ్వాన్, కావాలి ఆంజనేయులు, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, వోట్టికాల వెంకటరమణ, ఏ టు జెడ్ విశ్వం, గంటా వెంకట కృష్ణయ్య, దేవా, రాజా, ఆర్కే హేమంత్, బోనాల ధన తదితరులు పాల్గొన్నారు.

# బీరం విద్యార్థుల ప్రతిభ ఆల్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

యునైటెడ్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (యు ఎల్ ఎమ్ ఓ) పరీక్షలో బీరం విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గొప్ప విజయాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో బీరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు సాధించి పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఈ పరీక్షలో విద్యార్థి బీరం స్వశ్రీత్ రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 9వ ర్యాంక్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతను గోల్డ్ మెడల్, నగదు బహుమతి మరియు ఆన్లైన్ శిక్షణ తరగతులకు అర్హత సాధించి ప్రతిభను చాటుకున్నాడు. అదేవిధంగా ఏ. మహేష్ నాయుడు, ఆర్. రాజేష్, పి. నరసింహారెడ్డి విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు మరియు ఆన్లైన్ క్లాసులకు అర్హత సాధించి తమ ప్రతిభను నిరూపించారు. మరియు పి. మొహమ్మద్ నౌమన్, ఏ.వి. భువనేశ్వర్, జి. వంశీధర్ యాదవ్, శాంసన్ క్రిస్టియాని, ఎం. కేతన్ నాయుడు, జి. జాశ్రీతారెడ్డి, ఎం. శ్రీజ నని, ఎన్. జితేష్, పి. ఆఫియా సుల్తానా, పి. తన్విత రెడ్డి, పి. వాణిశ్రీ చెన్న వంటి విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించారు. ఈ విజయంతో బీరం విద్యాసంస్థల ప్రతిష్ఠ మరింత పెరిగింది. విద్యార్థుల ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకొని విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపాల్ హేమచంద్ర విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్ల ఈ విజయం సాధించడంతో అభినందించారు.

# రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ , క్లస్టర్లు,యూనిట్ మెంబర్ల తో సమావేశం కానున్న మంత్రి



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయం నందు నేడు అనగా ఆదివారం రోజు ఉదయం 9.00 గంటలకులి రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూతు క్లస్టర్లు మరియు యూనిట్ మెంబర్లతో ఏపీ రవాణా యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లి భేటీ కానున్నారు..కాబట్టి ఈ సమావేశ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ క్యాడర్ హాజరు కావలసిందిగా మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడు జ్యోతిరావు పూలే

### పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఒంగోలు, ఏప్రిల్ 11 (జనసముద్రం న్యూస్)

అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా పేర్కొన్నారు. శనివారం మహాత్మ జ్యోతిరావుపూలే199వ జయంతిని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

సమసమాజ స్థాపనకు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు.

సమాజంలోఅజ్ఞానం అనే చీకట్లను తొలగించేందుకు




విద్యే ప్రధాన సాధనమని ఆయన చెప్పిన మాటలు నేటికీ మార్గదర్శకమని తెలిపారు.

ఇంతటి గొప్ప వ్యక్తికి ఇప్పటికీ భారతరత్న ప్రకటించకపోవడం విచారకరమని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.




పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలీతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందించని విద్యుత్ శాఖ..

**- ఫిర్యాదులు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు మోటార్లు ఎత్తుకోక నీటి సమస్య.**

**- ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ గారిని కలవనున్న గ్రామస్తులు..**

జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 11 పుల్లలచెరువు.

మండల కేంద్రంలో లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా మారి స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. మండల కేంద్రంలోని ఏపీజీబీ బ్యాంకు వెనుక భాగంలోని బజార్ ప్రాంతంలో గత కొంతకాలంగా విద్యుత్ వోల్టేజ్ చాలా తక్కువగా వస్తుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాలో స్థిరత్వం లేకపోవడంతో సింగిల్ ఫేజ్ మోటార్లు ఆన్ చేసినప్పుడు కేవలం 120 వోల్టేజ్ మాత్రమే వస్తోంది. దీంతో మోటార్లు సరిగా పనిచేయక ఇంటి అవసరాలకు కావలసిన నీటిని పొందడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా అనేక సమయాల్లో 100 నుంచి 110 వోల్టేజ్ మాత్రమే రావడంతో మోటార్లు ఎత్తుకోక నీటి సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు తెలిపారు.

పొలాల్లో పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత వంట వండుకోవడం, కాళ్లు కడుక్కోవడం వంటి సాధారణ అవసరాలకు కూడా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.

అదేవిధంగా తక్కువ వోల్టేజ్ కారణంగా ఇంట్లో ఉపయోగించే ఫ్యాన్లు, లైట్లు కూడా సరిగా పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా





చిన్నపిల్లలు, వృద్ధులు వేడి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించకపోవడంతో సమస్య రోజురోజుకూ మరింత తీవ్రమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే వేసవి కాలం ప్రారంభమవుతున్న



నేపథ్యంలో నీటి అవసరం పెరుగుతున్నప్పటికీ లో వోల్టేజ్ కారణంగా మోటార్లు ఆడకపోవడం గ్రామస్తులకు పెద్ద సమస్యగా మారింది. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడం లేదా అవసరమైన సాంకేతిక చర్యలు తీసుకుని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిశీలించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చోరీ కేసును లో దొంగ అరెస్ట్

నరసాపురం ఏప్రిల్ 11

జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిది

నరసాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ చోరీ కేసును చేదించడంతో పాటు, వివిధ జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా పాత నేరస్థుడిని నరసాపురం పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి సుమారు 108 గ్రాముల బంగారు ఆభరణాలు, 1 కేజీ వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం నరసాపురం టౌన్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.నరసాపురం పట్టణానికి చెందిన గంగులకుర్తి శ్రీనివాసరావు అనే వ్యక్తి గత నెల మార్చి 27న తన కుటుంబంతో కలిసి షిరిడీ యాత్రకు వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి, బీరువాలో బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుడు ఏప్రిల్ 6న తిరిగి వచ్చి చూసుకోగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, భీమవరం డీఎస్పీ



నరసాపురం ఇంచార్జ్ రఘువీర్ విష్ణు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. శనివారం సాయంత్రం నరసాపురం మెయిన్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న తణుకు పట్టణానికి చెందిన నాగరపు సింగారపు ఈశ్వర రావు(44) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదారణలో నిందితుడు నరసాపురంతో పాటు ఏలూరుజిల్లా, ద్వారకా తిరుమల పరిధిలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడిపై గతంలో తణుకు రూరల్ పోలీస్ స్టేషన్లో 'మర్డర్ ఫర్ గెయిన్' (హత్య చేసి దోచుకోవడం) వంటి తీవ్రమైన కేసుతో పాటు తణుకు టౌన్, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆకివీడు, అమలాపురం, కొత్తపేట, రావులపాలెం తదితర ప్రాంతాల్లో సుమారు 20 కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని



ఉపయోగించి అత్యంత స్వల్ప కాలంలో ఈ కేసును ఛేదించిన డీఎస్పీ రఘువీర్ విష్ణు, నరసాపురం టౌన్ ఇన్ స్పెక్టర్ బి. యాదగిరి, భీమవరం సీసీఎస్ ఇన్స్పెక్టర్ డి. రాంబాబు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ ఎం. రాజేష్, ఎస్సైలు సిహెచ్. జయలక్ష్మి, ఎస్.ఎన్. ముత్యాలరావు మరియు క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్ళు కె. వేణుగోపాలరావు, ఎం. ప్రకాష్ బాబు, కానిస్టేబుళ్ళు ఎస్. చక్రవర్తి, ఎన్. కనక రాజేష్, డి. వేంకటేశ్వర రావు, ఎ.వి.సత్యనారాయణ, జి. వేంకటేశ్వర రావు, సీసీఎస్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చౌదరి, కానిస్టేబుల్ నరేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను పటిష్టం చేసుకోవాలని మరియు అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## డిండిలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ రవి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం కేంద్రాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి ప్రారంభించారు.ప్రజలకు, ప్రయాణికులకు త్రాగునీరు అందజేసి సంతోషాన్ని వెలిబుచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ రహదారి కావడం,ప్రతిరోజు పనుల నిమిత్తం పరిసర గ్రామాల ప్రజలు,ఫ్రైడే అంగడి (సంత) కావడంతోఅధికసంఖ్యలోడిండికిప్రజలు,ప్రయాణికులు వస్తుంటారన్నారు.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల



దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

ప్రజలందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య,ఉప సర్పంచ్ మహమ్మద్ కౌసర్ రషీద్



వార్డు సభ్యులు భూషిపాక బాలయ్య,గుర్రం సురేష్,మాద మోని అమృత్,కూతటి మహేష్, గ్రామస్తులు మూడవత్ జైపాల్ నాయక్,నూకం చంద్రయ్య, కర్నాటి అజయ్ కుమార్,మాధవ్ గౌడ్,పంచాయతీ సిబ్బంది పొలం రాంబాబు,వావిల్ల బాలరాజు,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

## పరిశ్రమల స్థాపనతోనే ప్రగతి సాధ్యం..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, ఏప్రిల్ 11:







పరిశ్రమల స్థాపనతోనే ఎగువ పల్నాడులో ప్రగతి సాధ్యపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునురుద్ఘాటించారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి శివారులో ఎంఎస్ఆర్ టౌన్ షిప్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రీయల్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే చేతుల మీదిగా జరిగింది. భూమి పూజ చేసిన అనంతరం నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తున్న ఎంఎస్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టార్ట్ అప్ కంపెనీలకు అన్నీ మౌళిక వసతులతో కూడిన ఇటువంటి పారిశ్రామిక వాడ ఎంతగానో ఉపయోగపడుతోందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఆత్మకూరు వద్ద అన్నీ రకాల మౌళిక సదుపాయాలతో 70 ఎకరాల్లో ప్రభుత్వ ఇండస్ట్రీయల్ పార్క్ సిద్ధంగా ఉందని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వెంటనే వారి పరిశ్రమలు స్థాపించేందుకు అనువుగా సింగిల్ విండో ద్వారా అనుమతులు అందిస్తామని చెప్పారు. త్వరలో నియోజకవర్గంలో రూ. 1000 కోట్లతో దాదాపు 1000 ఎకరాల్లో టెక్స్ టైల్ పార్క్ ను సిద్ధం చేస్తున్నామని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో ఇక ఎక్కడ రాజీపడాల్సిన అవసరం లేదన్నారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి ప్రభుత్వంతో పాటు తనవంతు సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటుంది ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగులకు బాసటగా నిలిచిన మహనీయులు జ్యోతిరావు పూలే..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రంన్యూస్,మాచర్ల, ఏప్రిల్ 11:

బడుగులకు బాసటగా నిలిచిన మహనీయులు, మహాత్మ జ్యోతిరావు పూలే అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని కొనియాడారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ పార్క్ సెంటర్ నందు జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా విగ్రహానికి పూల మాలవేసి, నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, బీసీ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగుల బలహీన వర్గాల విద్య కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి పూలే అని గుర్తు చేశారు. బీసీ రక్షణ చట్టంతో పాటు స్థానిక ఎన్నికల కోటాలో రిజర్వేషన్ ఇచ్చేందుకు కూటమి పార్టీ సిద్ధంగా ఉందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం బడ్జెట్ లో ఇప్పటికే బీసీల ఉన్నతికి రూ. 47 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. బీసీలకు సముచిత స్థానం టీడీపీ పార్టీతోనే అని వివరించారు. అన్న ఎన్టీఆర్ బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని గుర్తు చేశారు. వైసీపీ హయాంలో 3 వేల మంది బీసీలపై దాడులు జరగగా.. 300 మంది దారుణంగా హత్యగావించబడ్డారని చెప్పుకొచ్చారు. తోట చంద్రయ్య, జల్లయ్య హత్య ఉదంతాలు మరవనివి అని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాచర్ల ఏఎస్సై శ్రీనివాసరావు సస్పెండ్..!

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 11:

ప్రేమజంటల వీడియోలు తీసి, బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మాచర్ల పోలీసు స్టేషన్ లో ఏఎస్సై గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు గత కొంత కాలంగా వీడియోలు చూపించి, కోరిక తీర్చాలంటూ మహిళలను వేధిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పై వచ్చిన ఆరోపణలు నిజమేనని రుజువు కావడంతో ఏఎస్సై శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## వారధి ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రజా సౌకర్యార్థం చలివేంద్రం



కుకునూర్ 11 ఏప్రియల్ 2026,

జనసముద్రం ప్రతినిధి మణికంఠ.

వేసవి కాలం వచ్చేసింది ఎండ తీవ్రత విపరీతం గా పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారు... ఇంటిలోనుంచి బయటికి రావాలంటేనే భయందోళన చెందే విధం గా వాడగాల్పులుఒకపక్క నిత్యం అవసరాల కోసం బయటికి రాక తప్పదు చిన్న పిల్లలు, ముసలివాళ్ళు, పనినిమిత్తం చుట్టూ ప్రక్కల గ్రామాలనుండి 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్నప్రజలు నిత్య అవసరాల సరుకులకోసం ప్రభుత్వ కార్యాలయాల పనినిమిత్తం కుకునూర్ మండల కేంద్రనికి రావాల్సిఉంది... ఇది గమనించిన వారధి ప్రెస్ క్లబ్ వారు శనివారం నాడు చలివేంద్రం యూనియన్ బ్యాంక్



ఎదురుగా క్లబ్ అధ్యక్షులు సమయమంతుల లక్ష్మణ్ స్వామి, చేతులమీదుగా ప్రారంభించి, ఉపాధ్యక్షులు నిమ్మలప్రసాద్,గౌరవఅధ్యక్షులుశ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రభుత్వాలకు ప్రజలకు, ప్రజా సౌకర్యర్థం సేవా కార్యక్రమాలలో ముందు ఉంటామని ప్రజా సంక్షేమం కోసం వారధి ప్రెస్ క్లబ్ ధ్యారా ప్రజలకు సహకారలు ఉంటాయాని పేర్కొన్నారు...

ఈ కార్యక్రమం లో వారది ప్రెస్ క్లబ్ సభ్యులు గౌరవాధ్యక్షులు మణికంఠ,సలహాధారు గోపాలకృష్ణ, ట్రెజరర్ చిన్ని జాయింట్ సెక్రటరీ, దుర్గా సెక్రటరీ చాంద్, సభ్యులు విశ్వనాదం, వేణు, చైతన్య తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయం లో నష్టం రావడం తో రైతు ఆత్మ హత్య

### వ్యవసాయ రైతు సారా. సురేష్





ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ, బెస్తపల్లి గ్రామ నివాసులు వ్యవసాయం పైన ఆధారపడి భార్యా పిల్లలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతు వ్యవసాయ పంటలో నష్టం రావడం చేత అప్పులు చేసి వ్యవసాయాన్ని నమ్ముకుని వ్యవసాయం కొనసాగిస్తూ వ్యవసాయానికి లక్షలు ఖర్చు చేస్తూ వ్యవసాయాన్ని నమ్ముకున్న ఆ కుటుంబాన్ని విధి ఎక్కిరించింది వ్యవసాయం పైన పెట్టిన ఖర్చులు రాకపోవడం అప్పులు ఊబిలో కూరుకుపోవడం తోతనకు నష్టం వాటిల్లిన వ్యవసాయ పొలంలోనే పంట పొలాలకు ఉపయోగించే పురుగుల మందులను సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించిన గ్రామస్తులు గ్రామ పెద్దలు సహాయముతో ప్రభుత్వ కడప జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు

ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామ పెద్దలు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram